క్లుప్తంగా

ముగిసిన నామినేషన్ల పర్వం

8 మంది అభ్యర్థుల పత్రాలు తిరస్కరణ

వినుకొండ(నూజెండ్ల): వినుకొండ నియోజకవర్గంలో నామినేషన్ ప్రారంభం నుంచి 24 మంది అభ్యర్థులు 39 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అయితే శుక్రవారం జరిగిన పరిశీలనలో 8 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురికాగా 16 మంది అభ్యర్థుల నామినేషన్‌లు ఆమోదించినట్లు ఎన్నికల అధికారి వరదా సుబ్బారావు తెలిపారు. అందులో వైఎస్సార్ సీపీ తరపున ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, కూటమి తరపున జీవీ ఆంజనేయులు, కాంగ్రెస్ తరపు చెన్నా శ్రీనివాసరావులు ఉన్నారు.

ఆధార్ సేవలు పునః ప్రారంభం

శావల్యాపురం: స్థానిక చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో ఆధార్ సేవలు పునః ప్రారంభమైనట్లు బ్యాంకు మేనేజరు వలేటి శివకృష్ణ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి సాంకేతిక కారణాలు వలన ఆధార్ సేవలు నిలుపుదల జరిగాయని, నూతనంగా మరలా పునః ప్రారంభమైనట్లు ప్రభుత్వ నిబంధనలు మేరకు సేవలు ఆధారంగా తగిన రుసుం చెల్లించాలన్నారు. ఆధార్ సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మృతుడి నేత్రాలు దానం


బ్రహ్మం (ఫైల్)

శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామానికి చెందిన పేరంబుదూరి కోటి బ్రహ్మం (42) కొన్ని అనారోగ్య కారణాలతో శుక్రవారం మృతి చెందాడు. అమ్మనేత్ర అవయవ శరీర దాన ప్రోత్సాహకుల సంఘం పల్నాడు జిల్లా కోఆర్డినేటరు సంద్రపాటి చలపతిరావు సూచనలు మేరకు మృతుడు కుటుంబ సభ్యుల అనుమతితో కంటి నేత్రదానం చేయడానికి అంగీకారం తెలిపారు. దీంతో పెదకాకాని శంకర ఐ బ్యాంకు వారు ప్రత్యే క వాహనంలో గ్రామంలోకి వచ్చి కంటిలోని నల్ల గుడ్డు రెండు (కార్నియా)ను సేకరించారు. కంటి చూపు లేని వారికి ఈవిధంగా నేత్ర దానం చేయడం మంచి శుభాపరిణామన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను శంకర కంటి వైద్య నిపుణులు, కోఆర్డినేటరు సంద్రపాటి చలపతి రావులు ప్రత్యేకంగా అభినందించారు.

కూలీలకు గణనీయంగా పెరుగుతున్న ఉపాధి

ఏపీవో రామారావు



శావల్యాపురం: ఉపాధి కూలీల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని ఏపీవో కె.రామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తలూరు గ్రామంలో ఉపాధి పనులను పరిశీలించి అనంతరం కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామపంచాయతీల్లో ప్రతిరోజు 3600 మంది కూలీలు పంట కాల్వలు, పూడిక తీత పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధి అధికారులు సూచనలు మేరకు పనులు చేసిన కూలీలకు ప్రతిరోజు రూ.300 రూపాయలు వేతనం వస్తుందన్నారు. అలాగే జాబ్ కార్డు కల్గిన వారందరికీ ఉపాధి పనులు కల్పించే బాధ్యత ఆయా గ్రామాల్లోని ఫీల్డ్ అసిస్టెంట్లపై ఉందన్నారు. రానున్న రోజుల్లో ఉపాధి కూలీల సంఖ్య పెరగడానికి ఉపాధి సిబ్బంది కీలకపాత్ర పోషించాలన్నారు. అనంతరం కూలీల మస్టర్‌ను పరిశీలించారు.

బొప్పూడిలో ఘనంగా గంధమహోత్సవం



చిలకలూరిపేటటౌన్: మండలంలోని బొప్పూడి గ్రామంలో వేంచేసి ఉన్న హజరత్ సయ్యద్ బాజీబాబా 41వ గంధ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉరుసు ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచే భక్తులు బాబావారి దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సమీప గ్రామాల వారే కాకుండా సుదూర ప్రాంతాలకు చెందిన భక్తులు వచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. బాబావారి సమాధికి పూల చద్దర్లతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. దర్గాతో పాటు రహదారులకు సైతం బాజీషహీద్ బ్యాటరీ వర్క్స్ షేక్ ఖాజా భారీ విద్యుత్, జనరేటర్ సౌకర్యాన్ని కల్పించినట్లు దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. ఉరుసు ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు అన్ని వసతులతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. దర్గా వద్ద ఖురాన్ పఠనం, ప్రత్యేక నమాజులు, దువా చేస్తూ భక్తులు రాత్రంతా జాగారం చేశారు. అర్ధరాత్రి అశ్వంపై గంధ మహోత్సవం బయలు దేరి గ్రామంలోని ప్రధాన వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. తెల్లవారుజామున దర్గాకు చేరుకుని బాబావారికి ఫాతేహా (దీపారాధన) కార్యక్రమాన్ని ముజావర్లు చేయడంతో ఉరుసు మహోత్సవం ముగుస్తుందన్నారు.

ప్రభుత్వ బడి - చదువుల గుడి

- జగనన్న హయాంలో అటవీప్రాంతంలో సరస్వతీ నిలయాలకు మహర్దశ
- నాడు-నేడు పథకంతో సమూల మార్పులు
- సత్ఫలితాలు ఇచ్చిన ప్రభుత్వ నిర్ణయాలు
- కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

చిన్నప్పుడు సంపదకంటే చదువే గొప్పదని చెప్పేవారు. ఎందుకంటే సంపదను మనం కాపాడుకోవాలి. కానీ చదువు మనల్ని ఎప్పుడూ కాపాడుతూ ఉంటుందని పెద్దల భావన. అందుకే 'విద్య అనేది చీకటి నుంచి వెలుగులోకి వెళ్లే ఉద్యమం' వంటిదని విజ్ఞులు చెబుతారు. గుడికి వెళితే భక్తుడు అవుతాడు- కానీ బడికి వెళితే మాత్రం యుక్తుడు అవుతాడన్నది వాస్తవం. ఎంత సంపద ఉన్నా చదువు లేకుంటే వారి జీవితాలు సున్నాయే!. అందుకేనేమో చదువు చేదుగా ఉంటుంది.. కానీ అది ఇచ్చే ఫలాలు ఎప్పుడు తియ్యగానే ఉంటాయంటారు ఇంకొందరు. అలాంటి చదువునే పిల్లలకు మరింత చేరువ చేసింది జగనన్న ప్రభుత్వం. పాఠశాలల అభివృద్ధి నుంచి విద్యార్థులకు కావల్సినవన్నీ ఒనగూర్చి చక్కటి ఫలితాలను తీసుకువచ్చింది వైఎస్సార్ సీపీ పాలన.

బొల్లాపల్లి: గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు దారుణమైన స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నూతన భవనాలు, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. కోట్లాది రూపాయల నిధులతో పాఠశాలల ఆధునికీకరణతో పాటు విద్యార్థులకు నూతన క్లాస్ రూంలు, బెంచ్‌లు, బాత్ రూంలు, ఆర్వో వాటర్‌తో పాటు ఇంగ్లిష్ మీడియం, ఉచిత యూనిఫాం, డిజిటల్ క్లాస్‌రూంలు, బైజూస్ ట్యాబ్‌లు అన్ని రకాల వసతి సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చింది. అంతేకాకుండా కేవలం పేదరికంతో చదువులు ఆగిపోకూడదని ఉద్దేశంతో అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాలతో పాటు యూనిఫాం, బ్యాగ్స్, పుస్తకాలు ఉచితంగా అందజేశారు. బొల్లాపల్లి మండలంలో మొత్తం 79 పాఠశాలలు ఉండగా 7 వేల మందికి పైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారు. నల్లమల అటవీప్రాంతంలో ఉన్న ఈ మండలంలో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో విద్యను అభ్యసిస్తున్నారు. మండలంలో మొత్తం 63 ప్రాథమిక పాఠశాలలు, 10 ప్రాథమికోన్నత పాఠశాలలు, 4 ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల, ఒక మోడల్ స్కూల్ ఉన్నాయి.


నాడు కనుమలచెరువు ప్రాథమికోన్నత పాఠశాల రూపురేఖలు


నేడు రూపురేఖలు మారిపోయి కొత్తహంగులు సమకూర్చుకున్న పాఠశాల





హ్యాండ్‌వాష్ పరిస్థితి




సౌకర్యాల లోపంతో నాడు పాఠశాల


నేడు మౌలిక వసతుల కల్పనలో పాఠశాల

అయితే నాడు-నేడు పనుల కింద మొదటి దశలో 26 పాఠశాలలను ఆధునీకరించారు. కొన్ని పాఠశాలల్లో అదనపు తరగతి గదులను కూడా నిర్మాణం చేశారు. అలాగే 2వ దశలో 40 పాఠశాలలు నాడు-నేడు పనులకు ఎంపిక చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా విద్యార్థులకు నాణ్యమైన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం సఫలమైందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. వెనుకబడిన ప్రాంతాల్లో ప్రభుత్వం చేపట్టిన నాడు-నేడు పనులతో పాటు విద్యావ్యవస్థలో తీసుకొచ్చిన మార్పులు పేదప్రజలకు వరంలా మారాయి.

రానున్న రోజుల్లో ఇలాంటి ప్రాంతాల్లో ప్రభుత్వం చేపట్టిన పథకాలు సత్ఫలితాలు ఇస్తాయనడంలో సందేహం లేదు.

చదువులు కొనసాగాయి



ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన నాడు-నేడు పనులు పేదవిద్యార్థులకు ఎంతో ఉపయోగం. గత ప్రభుత్వ హయాంలో పాఠశాలలు అలంకారప్రాయంగానే ఉండేవి. ప్రస్తుతం ముఖ్యమంత్రి పరిపాలనలో విద్యావస్థలో సమూల మార్పులు చేపట్టడంతో వెనుకబడిన ప్రాంతాల్లో విద్యార్థులకు చదువులు ఆగిపోకుండా కొనసాగుతున్నాయి. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతో రానున్న రోజుల్లో మంచి ఫలితాలు వస్తాయి.

– కె.శెట్టినాయక్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్, కనుమలచెరువు ప్రాథమికోన్నత పాఠశాల



మరుగుదొడ్ల పరిస్థితి



ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయం

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు
- 23వ వార్డులో ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం


ఎన్నికల ప్రచారంలో అభివాదం చేస్తున్న కావటి మనోహర్ నాయుడు

చిలకలూరిపేట: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడం ఖాయమని, రానున్న ఐదేళ్ల కాలంలో మెరుగైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు చెప్పారు. పట్టణంలోని 23వ వార్డులో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. తీన్‌మార్ వాయిద్యాలు, మేళతాళాల మధ్య స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ.. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడులను ప్రైవేటు బడులకు దీటుగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పేద విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియం విద్య, 8వ తరగతి నుంచి ట్యాబ్‌ల అందజేత, గోరుముద్ద, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన వంటి విద్యా పథకాలు ఒక్క సీఎం జగన్‌కే సాధ్యమన్నారు. విద్యను అందరికీ అందించాలన్న లక్ష్యంతో, ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం బడులను అభివృద్ధి చేసిందన్నారు. టీడీపీ ప్రభుత్వ పాలనలో విద్యను వ్యాపారంగా మార్చారని, ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల కోసం జలగల్లా పీక్కుతిన్న సందర్భాలు ఇప్పుడు లేవన్నారు. విద్యను వ్యాపారంగా మార్చిన వారిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఒకవైపు నవరత్న సంక్షేమ పథకాలతో పాటు మరెన్నో సంక్షేమాలను ప్రజలకు అందజేసిన ప్రభుత్వం తమదేనన్నారు. వీటితో పాటు గ్రామ, వార్డు సచివాలయ, వలంటీర్ వ్యవస్థతో ప్రభుత్వ పథకాలన్నీ ఇంటి ముంగిటకే తీసుకువచ్చారన్నారు. టీడీపీ మాదిరిగా జన్మభూమి కమిటీలు, ఆ పార్టీ నాయకుల సిఫార్సులు లేకుండా అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా వాటిని అమలు చేశారని వివరించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించిన అన్ని వర్గాల అభ్యున్నతికై పాటు పడిన జగన్‌మోహన్ రెడ్డికి ప్రజలంతా అండగా నిలిచి మారో మారు ఆశీర్వదించి మళ్లీ అధికారంలోకి తేవాలని కోరారు. మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, అలాగే నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజారీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి కంచర్ల విజయకుమార్, వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడు కందుల శ్రీకాంత్, నాయకులు శ్రీరామ్ చలపతి, మేకపోతుల శివ, జల్లెడ గణేష్, తెల్లబాటి వినయ్, నాయుడు ఫణి, మేకపోతుల శ్రీనివాసరావు, సాయి, వెంకటేష్, మామిడి శ్రీను, విడదల మల్లి, ఇమ్మడి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో 26 నామినేషన్ల చెల్లుబాటు

చిలకలూరిపేట: అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎమ్మెల్యే అభ్యర్థులుగా మొత్తం 33 మంది 49 సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా, శుక్రవారం నిర్వహించిన స్క్రూటీన్లో 26 మంది నామినేషన్లు చెల్లుబాటయ్యాయి. ఇందులో వివిధ పార్టీలకు చెందిన వారు 9 మంది ఉండగా, ఇండిపెండింట్లు 17 మంది ఉన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి నారదముని ప్రకటించిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. కావటి శివనాగ మనోహర్ నాయుడు(వైఎస్సార్ సీపీ), ప్రత్తిపాటి పుల్లారావు (టీడీపీ), మద్దుల రాధాకృష్ణ (ఐఎన్‌సీ), కొప్పుల బాబురావు (బీఎస్పీ), రావు సుబ్రమణ్యం (నవతరం పార్టీ), తన్నీరు రత్నకుమారి (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), మూకిరి రామ కోటేశ్వరరావు(ఇండియన్ లేబర్ పార్టీ), షేక్ గౌస్‌బాష (రాష్ట్రీయ జనక్రాంతి పార్టీ), దొప్పలపూడి వినోద్ కుమార్ (భారత చైతన్య యువజన పార్టీ). ఇండిపెండెంట్ అభ్యర్థులు ఒంటిరి విజయమ్మ, పఠాన్ రహమతున్, తమ్ములూరి రమణయ్య, ప్రత్తిపాటి పిచ్చయ్య, చెల్లి దయారత్నం, తనుబొద్ది సుందరరామిరెడ్డి, పొన్నెగంటి సాంబశివరావు, కొర్నెపాటి సాయిగణే ష్, పి శివరామ్ వినయ్ కుమార్, బహుజంకు రాజేష్, కట్టా కిరణ్‌కుమార్, ప్రత్తిపాటి రవిబాబు, గుడిమెట్ల శాంతమ్మ, దామర్ల మనోహర్, కాట గౌతమ్, మారెళ్ల రామిరెడ్డి, నల్లమోతు మాధవరావులు ఉన్నారు.

మాటిస్తే తప్పని వ్యక్తి ముఖ్యమంత్రి జగనన్న

- రెండోసారి ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపించాలి
- పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి ప్రచారం


ప్రజలతో మాట్లాడుతున్న కావటి మనోహర్‌నాయుడు

నాదెండ్ల: మాట ఇస్తే మడమ తిప్పని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని చిలకలూరిపేట వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగమనోహర్ నాయుడు చెప్పారు. నాదెండ్ల మండలంలోని ఎండుగుంపాలెం, రాజుగారిపాలెం, బుక్కాపురం గ్రామాల్లో ఆయన శుక్రవారం ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామాల్లో నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తున్నప్పుడు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ముందుగా ఎండుగుంపాలెం గ్రామంలోని పార్టీ నాయకుడు పర్వతనేని బ్రహ్మయ్య నివాసం వద్దకు చేరుకుని కార్యకర్తలతో సమావేశమయ్యారు. అక్కడి నుండి ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో ఈ గ్రామంలో సుమారు రూ.17 కోట్ల మేర సంక్షేమం, అభివృద్ధి చేసి చూపామన్నారు. కూటమి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు మొత్తం రద్దవుతాయని, ప్రజలు వీటిని గమనించాలని గుర్తు చేశారు.

మరోసారి ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, నరసరావుపేట ఎంపీగా అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు, మార్కెట్ యార్డు చైర్మన్ గొంటు శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అల్లడి రవి కుమార్, సర్పంచ్‌లు, నాయకులు పర్వతనేని బ్రహ్మయ్య, మొక్కపాటి శ్రీనివాస రావు, గుడికందుల శ్రీనివాసరావు, దావల రత్నకుమార్, కందుల బుచ్చయ్య, దాట్ల విక్రమరాజు, బుక్కాపురం పార్టీ అధ్యక్షుడు చట్టాల గోపాలస్వామి, చట్టాల సాంబశివరావు, బుల్లి అరుణ్‌బాబు, అల్లం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న ప్రచారం

శావల్యాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి డాక్టరు పాలుబోయిన అనిల్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ మండలంలోని వేల్పూరులో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కుటుంబ సభ్యులు విస్తత స్థాయిలో ప్రచారం శుక్రవారం నిర్వహించారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీర్నేడి రత్నగిరి, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, బొల్లా స్వప్న, మణికుమారి, గంగాధర్, మండల బీసీ నాయకులు మాజీ జెడ్పీటీసీ సభ్యులు స్వర్ణాల వెంకట్రావు, తూమాటి కబ్బారావు, ముండ్రు రాఘవరావు, గట్టుపల్లి వీరాస్వామి, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని అఖండ మెజార్టీతో గెలిపించండి

రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి డాక్టరు పాలుబోయిన అనిల్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ మండలంలోని వేల్పూరు, శావల్యాపురం, శానంపూడి, ముండ్రువారిపాలెం తదితర గ్రామాల్లో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి బాజ్జీ నంద విస్తత స్థాయిలో ప్రచారం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొనపాటి శ్రీనివాసరావు, మండల మైనార్టీ సంఘం నేత దూదెకుల పెద మదార్, పొట్టిపాటి శ్రీనివాస్ యాదవ్, లోమడ చెన్నుబాబు పాల్గొన్నారు.

గండిగనుమలలో

బొల్లాపల్లి: పేదల భవిష్యత్ బాగుండాలంటే మరోసారి వైఎస్సార్ సీపీ తిరిగి అధికారంలోకి రావాలని వైఎస్సార్ సీపీ మండల నాయకులు అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


శావల్యాపురంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి బాజ్జీ నంద

పలు వార్డుల్లో నాయకులు, డాక్టర్ల విస్తృత ప్రచారం

నరసరావుపేట: నియోజకవర్గంలో పార్లమెంటు, అసెంబ్లీకి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ వైఎస్సార్‌సీపీ డాక్టర్ల విభాగం, సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు గురువారం రాత్రి, శుక్రవారం పట్టణంలోని వివిధ వార్డుల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, పట్టణ కన్వీనర్ ఎస్.ఎ.హనీఫ్, డాక్టర్ కె.చెన్నారెడ్డి, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ పాలపర్తి వెంకటేశ్వర రావు తొమ్మిదో వార్డులో ప్రచారం చేశారు. అలాగే మాజీ కౌన్సిలర్లు వేలూరి సుబ్బారెడ్డి, షేక్ మహబ్బీ, షేక్ బాజిలు 33, 34 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు.


వేల్పూరులో ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు


గండిగనుమలలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


తొమ్మిదో వార్డు ప్రచారంలో సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల, పాలపర్తి


ఎలాబజారులో ప్రచారం చేస్తున్న మిట్టపల్లి


తొమ్మిదో వార్డు ప్రచారంలో హనీఫ్, డాక్టర్ చెన్నారెడ్డి


34వ వార్డు ప్రచారంలో మాజీ కౌన్సిలర్లు వేలూరి సుబ్బారెడ్డి, షేక్ మహబ్బి

క్లుప్తంగా

బ్రహ్మనాయుడుకు సహకరించండి

వైఎస్సార్ సీపీ యువనాయకులు గిరిబాబు

ఈపూరు: వినుకొండ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు సహకరించండని వైఎస్సార్ సీపీ యువనాయకులు బొల్లా గిరిబాబు తెలిపారు. మండలంలోని కొండ్రముట్ల, దుస్మానేపేట తండా గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ప్రతి గడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరించారు. మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా అనిల్‌కుమార్‌యాదవ్‌ను, ఎమ్మెల్యేగా బొల్లా బ్రహ్మనాయుడును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం కేసులో నిందితుడి అరెస్ట్

నరసరావుపేట టౌన్: అక్రమ మద్యం కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ నయనతార శుక్రవారం తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహించి అక్రమంగా మద్యం కలిగి ఉన్న దుగ్గి రాఘవులను అరెస్ట్ చేశామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు.

నరసరావుపేటలో 16 నామినేషన్లు ఆమోదం

నరసరావుపేట: సార్వత్రిక ఎన్నికల్లో నరసరావుపేట నియోజకవర్గానికి పోటీచేసేందుకు దాఖలైన నామినేషన్లలో తొమ్మిదింటిని వివిధ కారణాలతో తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో పి.సరోజిని శుక్రవారం పేర్కొన్నారు. నామినేషన్ల పరిశీలన కార్యక్రమం కార్యాలయంలో నిర్వహించామన్నారు. నియోజకవర్గానికి మొత్తం 25మంది అభ్యర్థులు 48 నామినేషన్లు దాఖలు చేశారన్నారు. వాటిలో తొమ్మిది మంది దాఖలుచేసినవి తిరస్కరణకు గురికాగా, మిగతా 16 మందివి ఆమోదించామన్నారు. ప్రధాన పార్టీలైన వైఎస్సార్ సీపీ, టీడీపీ, కాంగ్రెస్, బీఎస్పీలకు చెందిన నామినేషన్లు సక్రమంగానే ఉన్నాయన్నారు. ఆయా అభ్యర్థులకు ప్రత్యామ్నాయంగా దాఖలుచేసిన అభ్యర్థులు బీ ఫాంలు అందజేయకపోవటంతో వారి నామినేషన్లు తిరస్కరించటం జరిగిందన్నారు.

నేడు వడియరాజుల ఆత్మీయ సమావేశం

నరసరావుపేట: స్థానిక పెద్దచెరువులోని కాసు కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం ఉదయం 10గంటలకు వడియరాజుల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ శాసనసభ అభ్యర్థి కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. దీనికి ముఖ్యఅతిథులుగా పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులు డాక్టర్ పి. అనిల్‌కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ల రేవతి, జిల్లా వడ్డెర సంఘ నాయకులు పాల్గొంటారు. నియోజకవర్గంలోని వడ్డెర నాయకులు, వడ్డెరలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

బీసీలు జగనన్నకు మద్దతు తెలియచేయాలి

- చేసిన ప్రయోజనం అందరూ గుర్తు పెట్టుకోవాలి
- 26వ వార్డు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి


ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డికి హారతులు పడుతున్న మహిళలు

నరసరావుపేట: గత ఐదేళ్ల కాలంలో బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాసు కాదని రాష్ట్రానికి బ్యాక్‌బోన్‌లుగా అభివర్ణిస్తూ వారికి అన్నీ రంగాల్లో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డికి ఎన్నికల్లో ఆ వర్గీయులు అండదండలు అందజేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం 26వ వార్డులో పర్యటించారు. పెద్దచెరువు ఇందిరా గాంధీ బొమ్మ వద్ద నుంచి ఇంటింటి ప్రచారం చేశారు. ప్రచారానికి వచ్చిన ఆయనకు అక్కచెల్లెమ్మలు పూలదండలు వేసి గుమ్మడికాయలతో హారతులు పట్టి ఆశీర్వదించారు. గత ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమం గురించి వివరిస్తూ కరపత్రాలను అందజేస్తూ ప్రచారం గావించారు. ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు మంత్రివర్గంలో 11 మందికి స్థానం కల్పించారన్నారు. రాజ్యసభ సభ్యులుగా పార్టీ తరపున 11 మంది ఉంటే వారిలో ఐదుగురు బీసీలకు ఇచ్చారన్నారు. తెలంగాణాకు చెందిన బీసీ నేత ఆర్. కృష్ణయ్యకు రాజ్యసభ పదవి ఇచ్చి గౌరవించారన్నారు. చంద్రగిరి ఏసురత్నం లాంటి అనేక మందికి ఎమ్మెల్సీ పదవులు ఇచ్చారన్నారు. అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా సింహభాగం బీసీ వర్గీయులకు అందజేశారన్నారు. కావున బీసీ వర్గీయులు అందరూ గుర్తుపెట్టుకొని సీఎం జగన్‌కు మద్దతు తెలియచేసి పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరక్టర్ ఎస్.సుజాతాపాల్, పట్టణ కన్వీనర్ ఎస్.ఎ.హనీఫ్, మాజీ కౌన్సిలర్ చల్లా శ్రీనివాసరావు, వార్డు నాయకులు షేక్ మాబు, నాగూల్‌మీరా, అంజిబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వార్డులో ఓ వ్యక్తికి కరపత్రం అందజేసి ఓటేయాలని కోరుతున్న డాక్టర్ గోపిరెడ్డి

జగనన్న ప్రభుత్వం వ్యాపారులకు అండగా నిలబడింది

- అందుకే మళ్లీ మద్దతు తెలపండి
- కెమిస్టు, డ్రగిస్టు అసోసియేషన్ వ్యాపారులను కోరిన డాక్టర్ గోపిరెడ్డి


మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట: గత ఐదేళ్లుగా వ్యాపారులకు అండగా ఉన్న తమకు ఎన్నికల్లో మద్దతు తెలియచేసి విజయం చేకూర్చాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. శుక్రవారం పాతూరులోని మెడికల్ అండ్ కెమిస్టు, డ్రగిస్టు అసోసియేషన్ హాలులో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారినుద్దేశించి మాట్లాడుతూ ఒక డాక్టర్‌గా కెమిస్టు అండ్ డ్రగిస్టు వ్యాపారం రాష్ట్రానికి నరసరావుపేట కేంద్రంగా నిలబడేందుకు తనవంతు సహకారం అందజేశానని గుర్తు చేశారు. ఏనాడు ప్రభుత్వం నుంచి ఒత్తిళ్లు, వేధింపులకు వ్యాపారులు గురికాలేదన్నారు. రాజకీయాలకు అతీతంగా మీకు నిత్యం అందుబాటులో ఉంటూ పిలిస్తే పలికానన్నారు. దీంతో పాటు ఆర్యవైశ్యులకు సంక్షేమ పథకాలు అందజేయడంలో ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. అమ్మఒడి, చేయూత, విద్యాదీవెన, వైఎస్సార్ ఫించన్, జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు లాంటి ప్రయోజనాల ద్వారా గత ఐదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.15 వేల కోట్లకు పైగా ప్రయోజనం ఆర్యవైశ్యులకు లభించిందన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణంతో ఏర్పడిన రాష్ట్రావతరణ దినోత్సవం నవంబరు ఒకటవ తేదీ నుంచి చంద్రబాబు నాయుడు మార్చి ఆయనకు అన్యాయం చేస్తే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే మళ్లీ నవంబరు ఒకటవ తేదీన రాష్ట్రావతరణ దినోత్సవం పునరుద్ధరించారని గుర్తు చేశారు. దీంతో పాటు ఆర్యవైశ్యులకు చెందిన శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయాలను ఎండోమెంట్ నుంచి తప్పించి వారినే నిర్వహించుకునేలా జీవో జారీ చేశారన్నారు. ఆర్యవైశ్యులకు ఎక్కడా అన్యాయం జరగకుండా వ్యవహరించిన సీఎం జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు, ఇక్కడ పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, తన విజయానికి సహకరించాలని వ్యాపారులకు విజ్ఞప్తి చేశారు. సీమాంధ్ర డ్రగ్స్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర కార్యదర్శి కేపీ రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా మెడికల్ వ్యాపారులకు పూర్తి సహాయ సహకారాలు అందాయని, ఆర్యవైశ్యులకు ఇతోధికంగా సహాయం చేసిన సీఎం జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు వ్యాపారులు సహాయసహకారాలు అందజేయాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌వీ వేణుమాధవరావు, సుబ్రమణ్యం, కోశాధికారి ఆంజనేయులు పాల్గొన్నారు.

ముస్లింలకు అండగా నిలిచిన పార్టీ వైఎస్సార్‌సీపీ

ముస్లిం మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా


ములకలూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మైనార్టీ నాయకులు

నరసరావుపేట రూరల్: ముస్లిం మైనార్టీలకు అండగా నిలిచిన వైఎస్సార్ సీపీకి మద్దతు తెలపాలని ముస్లిం మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా తెలిపారు. మండలంలోని ములకలూరులో శుక్రవారం రాత్రి మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ విభాగం నాయకులు మాట్లాడుతూ టీడీపీ, బీజేపీ, జనసేన కూటమీ ముస్లింలను మోసగించేందుకు సిద్ధమైందన్నారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లిం మైనార్టీలకు కల్పించిన నాలుగు శాతం రిజర్వేషన్‌ను తొలగించే కుట్రను చంద్రబాబు చేస్తున్నాడని విమర్శించారు. మైనార్టీలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు తెలిపి మరోసారి సీఎంను చేసుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్కె సున్నీ, ఎస్కె సర్ధార్, ఎస్కె పాదిలి ఖాజ, ఎస్కె కరీముల్లా, ఎస్కె సుభాని, ఎంఐఎం నాయకులు కరీముల్లా, మౌలాలి, గ్రామ సర్పంచ్ జెట్రిపోతు యేసుదయ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్లు, బంగారు వర్తకుల ప్రచారం





వైఎస్సార్ సీపీ తరపున పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలను గెలిపించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ డాక్టర్లు, బంగారు, వెండి నగర వర్తకులు శుక్రవారం సాయంత్రం పట్టణంలో ప్రచారం నిర్వహించారు. డాక్టర్లు ఏడవ వార్డు ఈశ్వరమహల్ థియేటర్ వెనుక భాగంలో ప్రచారం నిర్వహించగా, మెయిన్ రోడ్డులో బంగారు వర్తకులు ప్రచారం నిర్వహించారు. దీనిలో పట్టణ కన్వీనర్ ఎస్.ఏ.హనీఫ్, ఏడవ వార్డు ఇన్‌చార్జి గేరా ధర్మారావుతో పాటు డాక్టర్లు, వర్తకులు పాల్గొన్నారు. -నరసరావుపేట

పలుచోట్ల ఊపందుకున్న ప్రచారం

శావల్యాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి డాక్టరు పాలుబోయిన అనిల్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ మండలంలోని వేల్పూరు గ్రామంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కుటుంబ సభ్యులు విస్తృత స్థాయిలో ప్రచారం శుక్రవారం నిర్వహించారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో అందజేశారు. ఇరువురినీ అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీర్నేడి రత్నగిరి, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చందూరి వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, బొల్లా స్వప్న, మణికుమారి, గంగాధర్, మండల బీసీ నాయకులు మాజీ జెడ్పీటీసీ సభ్యులు స్వర్ణాల వెంకట్రావు, తూమాటి కబ్బారావు, ముండ్రు రాఘవరావు, గట్టుపల్లి వీరాస్వామి, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని అఖండ మెజార్టీతో గెలిపించండి

రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి డాక్టరు పాలుబోయిన అనిల్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ మండలంలోని వేల్పూరు, శావల్యాపురం, శానంపూడి, ముండ్రువారిపాలెం తదితర గ్రామాల్లో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి బాజ్జీ నంద విస్తృత స్థాయిలో ప్రచారం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానంపూడి గ్రామ సర్పంచ్ మొనపాటి శ్రీనివాసరావు, మండల మైనార్టీ సంఘం నేత దూదెకుల పెద మదార్, పొట్టిపాటి శ్రీనివాస్ యాదవ్, లోమడ చెన్నుబాబు పాల్గొన్నారు.

గండిగనుమలలో

బొల్లాపల్లి: పేదల భవిష్యత్ బాగుండాలంటే మరోసారి వైఎస్సార్ సీపీ తిరిగి అధికారంలోకి రావాలని వైఎస్సార్ సీపీ మండల నాయకులు అన్నారు. కార్యక్రమంలో వైఎఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


వేల్పూరులో ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు

పలు వార్డుల్లో నాయకులు, డాక్టర్ల విస్తృత ప్రచారం

నరసరావుపేట: నియోజకవర్గంలో పార్లమెంటు, అసెంబ్లీకి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న డాక్టర్ పి.అనిల్ కుమార్‌యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ వైఎస్సార్‌సీపీ డాక్టర్ల విభాగం, సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు గురువారం రాత్రి, శుక్రవారం పట్టణంలోని వివిధ వార్డుల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, పట్టణ కన్వీనర్ ఎస్.ఎ.హనీఫ్, డాక్టర్ కె.చెన్నారెడ్డి, గిరిజన కార్పొరేషన్ డైరక్టర్ పాలపర్తి వెంకటేశ్వరరావు తొమ్మిదో వార్డులో ప్రచారం చేశారు. అలాగే మాజీ కౌన్సిలర్లు వేలూరి సుబ్బారెడ్డి, షేక్ మహబ్బీ, షేక్ బాజిలు 33, 34 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు.

రెండో వార్డు ప్రచారంలో పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథార్టీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, డాక్టర్లు కారసాని శ్రీనివాసరెడ్డి, సూరా ప్రదీప్‌కుమార్‌రెడ్డి, రామిరెడ్డి వినోద్‌కుమార్ పాల్గొన్నారు.


శావల్యాపురంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి బాజ్జీ నంద


గండిగనుమలలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


తొమ్మిదో వార్డు ప్రచారంలో సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల, పాలపర్తి


ఐలాబజారులో ప్రచారం చేస్తున్న పాడా చైర్మన్ మిట్టపల్లి, వైఎస్సార్‌సీపీ డాక్టర్లు కారసాని


తొమ్మిదో వార్డు ప్రచారంలో పట్టణ కన్వీనర్ హనీఫ్, డాక్టర్ చెన్నారెడ్డి


34వ వార్డు ప్రచారంలో మాజీ కౌన్సిలర్లు వేలూరి సుబ్బారెడ్డి, షేక్ మహబ్బి

ప్రభుత్వ బడి - చదువుల గుడి

- జగనన్న హయాంలో అటవీ ప్రాంతంలో సరస్వతీ నిలయాలకు మహర్దశ
- నాడు-నేడు పథకంతో సమూల మార్పులు
- సత్ఫలితాలు ఇచ్చిన నిర్ణయాలు

చిన్నప్పుడు సంపదకంటే చదువే గొప్పదని చెప్పేవారు. ఎందుకంటే సంపదను మనం కాపాడుకోవాలి. కానీ చదువు మనల్ని ఎప్పుడూ కాపాడుతూ ఉంటుందని పెద్దల భావన. అందుకే 'విద్య అనేది చీకటి నుంచి వెలుగులోకి వెళ్లే ఉద్యమం' వంటిదని విజ్ఞులు చెబుతారు. గుడికి వెళితే భక్తుడు అవుతాడు- కానీ బడికి వెళితే మాత్రం యుక్తుడు అవుతాడన్నది వాస్తవం. ఎంత సంపద ఉన్నా చదువు లేకుంటే వారి జీవితాలు సున్నాయే!. అందుకేనేమో చదువు చేదుగా ఉంటుంది.. కానీ అది ఇచ్చే ఫలాలు ఎప్పుడు తియ్యగానే ఉంటాయంటారు ఇంకొందరు. అలాంటి చదువునే పిల్లలకు మరింత చేరువ చేసింది జగనన్న ప్రభుత్వం. పాఠశాలల అభివృద్ధి నుంచి విద్యార్థులకు కావల్సినవన్నీ ఒనగూర్చి చక్కటి ఫలితాలను తీసుకువచ్చింది వైఎస్సార్ సీపీ పాలన.

బొల్లాపల్లి: గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు దారుణమైన స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నూతన భవనాలు, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. కోట్లాది రూపాయల నిధులతో పాఠశాలల ఆధునీకీకరణతో పాటు విద్యార్థులకు నూతన క్లాస్ రూంలు, బెంచ్‌లు, బాత్ రూంలు, ఆర్వో వాటర్‌తో పాటు ఇంగ్లిష్ మీడియం, ఉచిత యూనిఫాం, డిజిటల్ క్లాస్‌రూంలు, బైజూస్ ట్యాబ్‌లు అన్ని రకాల వసతి సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చింది. అంతేకాకుండా కేవలం పేదరికంతో చదువులు ఆగిపోకూడదని ఉద్దేశంతో అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాలతో పాటు యూనిఫాం, బ్యాగ్స్, పుస్తకాలు ఉచితంగా అందజేశారు. బొల్లాపల్లి మండలంలో మొత్తం 79 పాఠశాలలు ఉండగా 7 వేల మందికి పైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారు. నల్లమల అటవీప్రాంతంలో ఉన్న ఈ మండలంలో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో విద్యను అభ్యసిస్తున్నారు. మండలంలో మొత్తం 63 ప్రాథమిక పాఠశాలలు, 10 ప్రాథమికోన్నత పాఠశాలలు, 4 ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల, ఒక మోడల్ స్కూల్ ఉన్నాయి. అయితే నాడు-నేడు పనుల కింద మొదటి దశలో 26 పాఠశాలలను ఆధునీకరించారు. కొన్ని పాఠశాలల్లో అదనపు తరగతి గదులను కూడా నిర్మాణం చేశారు. అలాగే 2వ దశలో 40 పాఠశాలలు నాడు-నేడు పనులకు ఎంపిక చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా విద్యార్థులకు నాణ్య మైన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం సఫలమైందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

వెనుకబడిన ప్రాంతాల్లో ప్రభుత్వం చేపట్టిన నాడు-నేడు పనులతో పాటు విద్యావ్యవస్థలో తీసుకొచ్చిన మార్పులు పేదప్రజలకు వరంలా మారా యి. రానున్న రోజుల్లో ఇలాంటి ప్రాంతాల్లో ప్రభుత్వం చేపట్టిన పథకాలు సత్ఫలితాలు ఇస్తాయనడంలో సందేహం లేదు.

ఇది కదా.. అభివృద్ధి


నాడు కనుమలచెరువు పాఠశాల రూపురేఖలు


నేడు కొత్తహంగులు సమకూర్చుకున్న బడి


హ్యాండ్‌వాష్ పరిస్థితి




మరుగుదొడ్ల పరిస్థితి




సౌకర్యాల లోపంతో నాడు పాఠశాల


నేడు మౌలిక వసతుల కల్పనలో పాఠశాల

చదువులు కొనసాగాయి



ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన నాడు-నేడు పనులు పేదవిద్యార్థులకు ఎంతో ఉపయోగం. గత ప్రభుత్వ హయాంలో పాఠశాలలు అలంకారప్రాయంగానే ఉండేవి. ప్రస్తుతం ముఖ్యమంత్రి పరిపాలనలో విద్యావస్థలో సమూల మార్పులు చేపట్టడంతో వెనుకబడిన ప్రాంతాల్లో విద్యార్థులకు చదువులు ఆగిపోకుండా కొనసాగుతున్నాయి. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతో రానున్న రోజుల్లో మంచి ఫలితాలు వస్తాయి.

- కె.శెట్టినాయక్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్, కనుమలచెరువు ప్రాథమికోన్నత పాఠశాల